తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
పేజీలు : 08
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం, 09.04.2024



# పడకేసిన వైద్యం.. పత్తాలేని వైద్యులు

- అన్ని సౌకర్యాలు ఉన్నా.. అందుబాటులో ఉండని వైద్యులు
- నిధులు పక్కదారి పడుతున్నా.. నిద్రమత్తులో యంత్రాంగం
- రోగులు,వారిబంధుల అవస్థలు
- నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని డిమాండ్

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై విమర్శలు

**జమ్మికుంట, ఏప్రిల్ 8 (జనంసాక్షి):** జమ్మికుంట ప్రభుత్వ 30పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రోగులకు అదనపు సౌకర్యాల దృష్ట్యా గతంలో ఆధునీకీకరించారు. ఆసుపత్రికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి నిత్యం అత్యవసర దీర్ఘకాలిక డయాగ్నస్టిక్ ప్రసూతి సంబంధిత వైద్యం విషయమై వందలాది మంది రోగులు వారి బంధువులు వస్తుంటారు. అధికారుల పర్యవేక్షణ లోపం వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ పూర్తి స్థాయి వైద్య సేవలు, సౌకర్యాలు అందుబాటులో లేక రోగులు వారి బంధువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకు వైద్యులకు స్టాఫ్ క్వార్టర్స్ అందుబాటులో ఉండీ కూడా వైద్యులు అందు బాటులో లేని కారణంగా సకాలంలో వైద్యం అందక రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడింది. మరీ ముఖ్యంగా మార్చురి నిర్వహణ సరిగా లేక పోస్టు మార్టం కోసం సైతం ఆసుపత్రి డ్రెస్సింగ్ సిబ్బంది అటెండర్లపై ఆధారపడాల్సిన దుస్థితి వచ్చింది.వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా సరైన మానిటరింగ్ వ్యవస్థలేక లేక ఆసుపత్రికి వెచ్చించాల్సిన నిధులలో సైతం అక్రమాలు జరుగుతున్నాయని తెలుస్తుందని సామాజిక కార్యకర్త షేక్ షాబీర్ అలీ అన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వ మిగతా 2లో..

# ఉగాది పండుగ ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని అందించాలి

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని, (జనంసాక్షి ) :** క్రోధి నామ సంవత్సర పంచాంగమును రాష్ట్ర ఐటి, సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా మంథని నియోజకవర్గ కేంద్రంలో న్యాయవాది శశిభూషణ్ కాచె ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరణ చేశారు. బ్రహ్మశ్రీ గాడిచెర్ల నారాయణ సిద్ధాంతి మనుమడైన బ్రహ్మశ్రీ గాడిచెర్ల నాగేశ్వరరావు సిద్ధాంతి చే గుణించబడిన క్రోధి నామ సంవత్సర పంచాంగమును జాతీయ దినపత్రిక తెలంగాణ రిపోర్టర్ ఎడిటర్ సిరిసిల్ల శ్రీనివాస్ ముద్రణ గావించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మనిషి జీవన విధానానికి దిశా నిర్దేశం చూపేదే పంచాంగం అన్నారు. ఈ క్రోధినామ సంవత్సర ఉగాది పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని అందించా లనీ, రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంథని యం.పి.పి. కోండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం పాల్గొన్నారు.

# అక్రమాల కట్టడికే సి విజిల్

## కోడ్ ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదు చేయవచ్చు: ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**సి -విజిల్ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ఫిర్యాదు చేయవచ్చని వారి పేర్లు, ఫోన్ నెంబర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పౌరులు తమ చుట్టుప్రక్కల జరుగుచున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబందించిన ఫోటోలు లేదా వీడియోలను ఈ యాప్ లో నిర్భయంగా అప్ లోడ్ చేయవచ్చని, ఫిర్యాదు అందిన వంద నిముషాలలో స్పందించడం జరుగుతుందని అన్నారు. మిగతా 2లో..

# బీఆర్ఎస్‌కు ఎదురుగాలి

- కరీంనగర్ ప్రచారంలో వినోద్ కుమార్ సతీమణికి చేదు అనుభవం
- సమస్యలపై నిలదీసిన ఉపాధి హామీ కూలీలు



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** కరీంనగర్ లో బీఆర్ఎస్ కు ఎదురుగాలి వీస్తోంది. తాజాగా పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి మాధవి ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని చింతకుంట శాతావాహన యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకేసీఆర్‌ను మిగతా 2లో..

# సకాలంలో డెలివరీ చేయాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి: అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**పెద్దపల్లి,/సుల్తానాబాద్, ఏప్రిల్ 08(జనంసాక్షి)** జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో యాసంగి 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు



కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పూర్తి మిగతా 2లో..





# కవిత,అరవింద్‌లు దగాకోరులు

- బోధన్ చక్కెర ఫ్యాక్టరీ విషయంలో మోసం చేశారు
- రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయం ఖాయం
- ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి
- ఎన్ని కుట్రలు చేసినా జీవన్ రెడ్డి గెలుపు ఖాయం
- ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన(జనంసాక్షి):** బోధన్ చక్కెర ఫ్యాక్టరీ విషయంలో కవిత, అరవిందులు మోసం చేశారని అయితే రానున్న రెండు నెలల్లో చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించడంతో పాటు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఖాయమని ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం బోధన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ, టిఆర్ఎ స్ పార్టీ పని అయిపోయిందని గతంలో ఎంపీగా ఉన్న కవిత చక్కెర ఫ్యాక్టరీ విషయంలో వంద రోజుల్లో తెరిపిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. అలాగే చక్కెర ఫ్యాక్టరీ, పసుపు బోర్డు విషయంలో ఎంపీ అరవింద్ బాండ్ పేపర్ రాసినప్పటికీ తెరిపించిన దాఖలాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుందని అందులో భాగంగా రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో మేనిఫెస్టో చెప్పిన విధంగా ప్రతి పని నేను కాంగ్రెస్ పార్టీ చేసిందని ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని జీవన్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే అనిల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అరికెల నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, పాషా, నరేందర్ రెడ్డి, మందర్న రవి, నాగేశ్వరరావు, మిగతా 2లో..




## 'గాయత్రి'లో ఉగాది వేడుకలు

**పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :**
పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో సోమవారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యుగం ఆరంభమైన దినమునే మనం ఉగాదిగా జరుపుకుంటున్నామని అన్నారు. పండగ గొప్పదనాన్ని గూర్చి 8 వ తరగతి కి చెందిన ఉట్నూర్ చక్రిక, తాళ్ళపెల్లి దర్శ 9 వ తరగతి కి చెందిన బొజ్జ అక్షర లు తమదైన శైలిలో ఇచ్చిన ఉపన్యాసాలు అందరూ ఆసక్తిగా విన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వేద పండితులు కొండపాక శ్రీనివాసాచార్యులు ఉగాది పండగ విశిష్టత, ఉగాది పంచాంగ శ్రవణం గురించి అందరికీ వివరించగా విద్యార్థులంతా ఆసక్తిగా విన్నారు. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే భావి భారత పౌరులన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు, పోషకులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి అందరికీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు ఏప్రిల్ 14 తుది గడువు



పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) : ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 14 తుది గడువని పెద్దపల్లి పార్లమెంటరి నియోజకవర్గం పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.గంగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు లేని పక్షంలో ఏప్రిల్ 14 లోగా ఎన్.వి.ఎస్.పీ పోర్టల్, ఓటర్ హెల్ప్ లైన్ పోర్టల్, ఫారం 6 నింపి ఏప్రిల్ 14 లోగా సంబంధిత బూత్ స్థాయి అధికారికి దరఖాస్తు అందజేసి ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో తమ ఓటు హక్కు ఉపయోగించుకోవాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందులో కొప్పుల

**మాజీ ఎమ్మెల్యే దాసరి**

**పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ప్రైమరీ స్కూల్ లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథి గా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మిన్ సుల్తానా -మోబిన్ ,మొల్సాబ్ మహమ్మద్ యుసుఫ్ జానీ,ఇమ్రాన్,పట్టణాధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,బెక్కం ప్రశాంత్, రరేవెల్లి స్వామి,ఖదీర్ ఖాన్, అశ్రఫ్, జావెద్, ఫహీం, తబ్రేజ్, అజీజ్,బండారి శ్రీనివాస్, వార్త శ్రీధర్, సలెంద్ర రాములు, కుంభం సంతోష్, బండి సతీష్,మనోజ్ గౌడ్ ,ముస్లిం సోదర - సోదరీమణులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానంతో ప్రాణదానం

**కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. యెన్ శ్రీదేవి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనం సాక్షి):రక్తదానం చేయడం వల్ల విలువైన ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. యెన్ శ్రీదేవి అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రెడ్ క్రాస్ సంస్థ, జిల్లా ప్రధానాసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం అడ్వకేట్స్ సొసైటీ హాల్ లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో పాటు పాల్గొన్న జిల్లా న్యాయ మూర్తి శ్రీదేవి మాట్లాడుతూ ఒక వ్యక్తి మరొక వ్యక్తికి ఇవ్వగలిగే అత్యంత విలువైన బహుమతి ప్రాణదానం అంటే రక్తదానమని అన్నారు.రక్తాన్ని ఎర్ర రక్త కణాలు, ప్లాస్మా మొదలైనవిగా వేరు చేసినపుడు ఒకరి కంటే ఎక్కువ ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రక్తదానం చేయడంలో జిల్లా ప్రజలు ముందుండడం ఎంతో ఆనందమని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున కూడా వివిధ శాఖల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరిస్తూ ఆపదలో ఉన్నవారిని ఆధుకుంటున్నామని అన్నారు. న్యాయవాదులు, కోర్ట్ స్టాఫ్, ఇతరులు రక్త దానం చేశారు. రక్త దానం



చేసినవారికి న్యాయమూర్తి స్వయంగా పండ్లు, ఫ్రూట్ జ్యూస్ అందజేసారు అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి టీ. నాగారాణి , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష , బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ చింతల గోపి సెక్రటరీ సురేందర్ రెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, కార్యదర్శి, రఘు కుమార్ జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ టీ. రాజ గోపాల్ గౌడ్, కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, న్యాయ ఉద్యోగుల అధ్యక్షుడు భుజంగ రావు, జిల్లా కోర్ట్ సూపరింటెండెంట్స్ వెంకట్ రెడ్డి, శ్రీధర్, నాగేంద్ర జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పర్యవేక్షకుడు చంద్రసేన్ రెడ్డి,సమియుల్లా ఖాన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు దేవా, విజయలక్ష్మి న్యాయవాదులు నరసింహారెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గనులు రావడం లేదు

**జీడీకే.11వ గని గేట్ మీటింగ్‌లో అధ్యక్షులు సీతారామయ్య..**

గోదావరిఖని(జనంసాక్షి) :కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేసిన చట్టం వల్ల సింగరేణిలో కొత్త గనులు రావడం లేదని, కార్మిక వ్యతిరేక బీజేపీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం సింగరేణి ఆర్జీ.వన్ ఏరియాలోని జిడికె 11వ ఇంక్లైన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గత పది సంవత్సరాలుగా కొత్త గనులు రావడం లేదని, పాత గనులను మూసి వేసి ఓపెన్ కాస్ట్‌లుగా మారుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కొత్త చట్టం తేవడం వల్ల కొత్త గనులు రావాలంటే టెండర్‌లో పాల్గొని వేలం పాట ద్వారా దక్కించుకోవాల్సన పరిస్థితి నెలకొందని, దీని వల్ల కొత్త గనులు దక్కించుకునేందుకు ప్రైవేటు




వ్యక్తులు వేలం పాట ద్వారా దక్కించుకుంటున్నారని, అన్నారు.కొత్త గనులు రావాలంటే చట్టంలో మార్పులు జరగాలంటే కార్మిక వ్యతిరేక బిజేపికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారుసింగరేణిలో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయించడం జరిగిందని, అదేవిధంగా కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ బోధించె విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.గని పిట్ సెక్రటరీ మోదుగుల సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్‌రెడ్డి, గొడిశల నరేశ్, సిద్దమల్ల రాజు, ఆరెల్లి రాజేశ్వరరావు, ఇనుముల రాజమౌళి, కాంపెల్లి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని సత్కరించిన లీగల్ సెల్..

**గోదావరిఖని(జనంసాక్షి)**
దుర్గానగర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన పార్లమెంటు స్థాయి సమావేశానికి ముఖ్యఅతిధిగ హాజరుఅయిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రామగుండం లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో లీగల్ సెల్ సభ్యులు స్వాగతం పలికి శాలువా, పూలదండలతో సత్కరించారులీగల్ సెల్ ఉపాధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, నూతి సురేష్ కుమార్, కన్వినర్ ముప్కె రవి కుమార్, సభ్యులు తాజొద్దిన్‌బాబ, కాదాసి శేఖర్, బొల్లెం శ్యాంసుందర్, తానె నరేష్, చంద్రశేఖర్, మహిళా సభ్యులు సబా తపస్సుమ్, ప్రవళిక, మల్లీశ్వరి, శిరిష తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీలకే ఓటేయ్యాలి

**పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :** మే 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలో ప్రజలనూ, ప్రజస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీకే ఓటు వేద్దామని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్క ఐలయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే సుల్తానాబాద్, పెద్దపల్లి పట్టణాల్లో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకూ విద్వేష రాజకీయాలు పెరిగిపోతున్నాయని, రాజ్యాంగం, ప్రజల హక్కులపై పాలకులకు కనీస గౌరవం లేని పరిపాలన కేంద్రంలో కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగం, పేదరికం, దేశ ఆర్థిక స్థితి గతులు రోజు రోజుకూ దిగజారిపోతున్నాయని, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీలు లేకుండా చేయడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం, హక్కుల గురించి మాట్లాడే వారి గొంతు నొక్కడం నేడు కేంద్ర పాలకులు అవలంభిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజల మధ్య అనేక రకాల విద్వేషాలను సృష్టించే రాజకీయ పార్టీలను ప్రజలు ఆదరించకూడదని విజ్ఞప్తి చేశారు. మానవ హక్కుల వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ అచ్యుత్ కుమార్, ఎం కిరణ్, సదానందం కొత్తూరు కుమార్ పాల్గొన్నారు.



## కవిత,అరవింద్‌లు దగాకోరులు

తలారి నవీన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**టిఆర్ఎస్, బిజెపిలు ఎన్ని కుట్రలు చేసినా జీవన్ రెడ్డి గెలుపు ఖాయం:ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

టిఆర్ఎస్, బిజెపిలు ఎన్ని కుట్రలు చేసినా రానున్న పార్లమెంటు ఎన్నికలలో లక్షకు పైగా మెజార్టీతో జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. టిఆర్ఎస్ సర్కారు హయాంలో గత పది సంవత్సరాలలో ప్రజలు పడ్డ కష్టాలు అంతా ఇంత కావన్నారు. రాముడి అక్షింతలతో ఓట్లు అడిగే సంస్కృతి బిజెపికే దక్కిందని అలాంటి పార్టీ అభ్యర్థి అయిన అరవిందును చిత్తుచిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే అనిల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అరికెల నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, పాషా, నరేందర్ రెడ్డి, మందర్న రవి, నాగేశ్వరరావు, తలారి నవీన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పడకేసిన వైద్యం.. పత్తాలేని వైద్యులు

పెద్దలు ఉన్నతాధికారులచే క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిస్తూ బాధ్యులపై శాఖపరమైన చర్యలతో పాటు ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ రోగులకు వారి బంధువులకు పూర్తిస్థాయి సేవలను కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆసుపత్రి అభ్యున్నతి కొరకు రోగుల అవసరముల దృష్ట్యా రిలే నిరాహార దీక్షల ద్వారా సమస్యల సాకారానికి ఉద్యమిస్తామని హెచ్చరించారు

## బీఆర్ఎస్ కు ఎదురుగాలి

బలపరచాలని అనగానే ఒక్కసారిగా కూలీలు ఎగబడ్డారు. పీజీలు చదివి ఉద్యోగం లేక కడుపు తిప్పలకు కరువు పనిచేయాల్సిన కర్మ తీసుకువచ్చాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కరికో ఇద్దరికో బీసీ బంధు కింద లక్ష రూపాయలు వస్తే బీఆర్ఎస్ నేతలే రూ.30 వేలు లాక్కున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఖజానాను దోచుకుని తెలంగాణను ఆగం చేశారంటూ విమర్శల వర్షం కురిపించారు. కూలీల విమ ర్శలతో ఒక్కసారిగా షాక్ కు గురైన వినోద్ కుమార్ సతీమణి బుజ్జగించే ప్రయత్నం చేసినా వారు వినకపో వడంతో అక్కడి నుంచి వెళ్లి పోయారు.

## అక్రమాల కట్టడికే..సి విజిల్

కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సి -విజిల్ కు ఇప్పటి వరకు వచ్చిన 15 ఫిర్యాదులకు తక్షణమే స్పందించి చర్యలుతీసుకున్నామన్నారు.

## సకాలంలో డెలివరీ చేయాలి

స్థాయిలో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం లోగా ప్రారంభించాలన్నారు
జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ప్రవీణ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులనే గెలిపించాలి

పెద్దపల్లి,జనంసాక్షి) : ఎన్నికల్లో స్థానిక అభ్యర్థులనే ఎంపీగా గెలిపించాలని కమాన్ పూర్, మంథని మండలాల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, కొండ రవీందర్, సీనియర్ నాయకులు బడికెల సతీష్, భూపెల్లి నరేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు తప్ప ఎవరికైనా ఓటేయాలని కోరారు. గడ్డం కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో సామాన్య కుటుంబాల నుండి వచ్చే స్థానిక నాయకత్వాన్ని ఎదగనివ్వడం లేదని ఆరోపించారు. స్థానికేతరుడైన వంశీ జనరల్ స్థానాల్లో పోటీ చేయాలని సూచించారు. వంశీకి వ్యతిరేకంగా ఎస్సీలు పని చేయాలని కోరారు



## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా ఉగాది ఉత్సవాలు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 08, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం ప్రభుత్వ పాఠశాలలో క్రోధి నామ సంవత్సర ఉగాది ఉత్స వాలు సోమవారం ముంద స్తుగా జరుపుకున్నారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తీపి, చేదు, ఉప్పు, కారం, వగరు (షడ్రుచులు) కలయికే జీవితం అని అన్నింటిని సమంగా చూస్తూ జీవితంలో ఎదగాలని అన్నా రు. ఈ క్రోది నామ సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పప్పుల శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, కవిత, అంజయ్య, పద్మలు పాల్గొన్నారు.

## గొల్లపల్లి యూనియన్ బ్యాంకులో ఉద్యోగుల ఇష్ట రాజ్యం



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 08, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పా పూర్ గ్రామం లోని యూని యన్ బ్యాంకులో బ్యాంకు సమయంలో ఉద్యోగులు వినియోగదారుల పట్ల ఇషా ్టనుసారంగా వ్యవహరిస్తు ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. అంతేకాకుండా ఉద్యోగులు తమ పిల్లలను బ్యాంకుకు తీసుకువచ్చి ఉద్యోగులు కూర్చోనే తమ కుర్చిలలో పిల్లలను కూర్చోబెట్టి బ్యాంకులో వారు జోలపాటలు పాడుతూ ఆటలాడుకు ంటున్నారు. మీ పిల్లలను బ్యాంకుకు తీసుకురావడమేంటని ఖాతాదారులు ప్రశ్నిస్తే మా ఇష్టం మీకు ఇష్టం వచ్చింది చేసుకోండి అని అంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా బ్యాంక్ లోన్ల కోసం తమ ఖాతాకు సంబంధించిన స్టేట్మెంట్ రికార్డులను, నో డ్యూ సర్టిఫికెట్లు అవసరం ఉందని అడుగుతే జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆనైన్లో అప్లై చేసి తీసుకోండి అని సమాధానం చెబుతూ దాట వేస్తున్నరని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కస్టమర్లకు అందుబాటులో లేకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహా రిస్తు న్నారని ఖాతాదారుల కళ్లెదుటే బ్యాంకు ఉద్యోగులు తమ పిల్లలతో బ్యాంకుకు సంబంధించిన ఫామ్స్లపై వెర్రీ రాతలు రాయిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుకు సంబంధించిన ఉన్నత అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి ఆ బ్యాంకులో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బ్యాంకు ఉద్యోగులపై చర్య తీసుకోవాలని రాచర్ల బొప్పాపూర్ యూనియన్ బ్యాంక్ కస్టమర్లు కోరుతున్నారు. ఈ విషయం పై బ్యాంకు మేనేజర్ శ్రావణ్ను వివరణ అడుగగా తన ఆరోగ్యం రీత్యా సెలవులో ఉన్నానంటూ ఆ విషయం తనకు తెలియదని వివరణ ఇచ్చారు.

## గ్రామంలో ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



**ముత్తారం (జనంసాక్షి )**గ్రామంలో 18 సంవత్స రాలు నిండిన ప్రతీ ఒక్క యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంపిఓ ఖైరి వేణు మాధవ్ ప్రజలకు సూచించారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఓటరు అవగాహన సద స్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు చేసుక వడమే కాకుండా ఓటు హక్కు పొందిన ప్రతీ ఒక్కరూ ఓటు వేసి, మంచి నాయకున్ని ఎన్నుకోవాల ని సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వినియోగించుకున్నప్పుడే మం చి నాయకుడు ఎన్నికవుతాడని, మంచి పాలన అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి టిసి బియ్యాని శ్యామల, గ్రామ కార్యదర్శి రామచందర్ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మహిళా

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు



**రామగిరి, (జనంసాక్షి) :** మహిళా కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇటీవల నూతనంగా నియామకమైన రామగిరి మండలం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య సోమవారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్ది ల్ల శ్రీధర్ బాబు ని గోదా వరిఖనిలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలో ేతం కోసం, రాబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యరిచేయాలని లావణ్య కు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేని నకిలీ విత్తనాలను అరికట్టాలి

### రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాములు



**జమ్మికుంట, ఏప్రిల్ 8 (జనం సాక్షి):** వ్యవసాయ అధికారుల అండ దండలతో నకిలీ విత్తనాల చెలా మణి మూడు పువ్వు లు, ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతుందని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఈరోజు స్థానిక జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో రైతు సంఘం నాయకుడు రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి లేని విత్తనాలను రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విపరీతంగా కొనసాగుతున్నాయని. వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని అధికారులపై మండిపడ్డారు. అనుమతి లేని బిటి 3 త్రీ నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం జోరుగా జరుగుతుందని దానివల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ శ్వాసకోస, కిడ్నీల వాపు, నరాల బలహీనత, రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్లాంటి బీటీ రకాలను అరికట్టాల్సిన అధికారులు చర్యలు చేపట్టకపోవడం వెనక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో నకిలీ విత్తనాల వ్యాపారమును అరికట్టకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని రాములు హెచ్చరించారు.

## వీణవంకలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అవగాహన

### కలెక్టర్ ఆదేశాల మేరకు



**వీణవంక ఏప్రిల్ 8 (జనం సాక్షి)** వీణవంక మండలంలో స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అవగాహన..వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రభుత్వ నియమాలు పాటించి పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు.మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కి కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ సమైక్య సంగం అధ్యక్షురాలు చైర్మన్ గా వ్యవహారిస్తారుపాఠశాలలోని ప్రతి తరగతి లో విద్యార్థుల తల్లులను ముగ్గురి చొప్పున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎన్నుకొని పాఠశాల అభివృద్ధి పనులకు.పిల్లల సమగ్ర సమస్యల పరిష్కారించడానికి ఈ కమిటీ పనిచేస్తుంది అని అన్నారు. అలాగే పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం మన అందరిపైన నమ్మకంతో ఈ భాద్యత ను అప్పగించిందో ఆ పనిని సమన్వయంతో అందరం కలసి పూర్తి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీధర్ మాట్లాడుతు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో వివో లు తమవంతు సహాయ సహకారాలు అందించి పాఠశాలలను ఇంకా ముందుకు నడిపించాలని వివో లను కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ వివో లు పాల్గొన్నారు

## కూలి డబ్బులు చెల్లించాలని జిపి ఎదుట కూలీల ధర్నా



**ముత్తారం( జనంసాక్షి )**గ్రామ పంచాయితీ పరిధిలోనీ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు చేసిన పనులకు సంబంధించిన కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మహిళా కూలీలు సోమవారం ధర్నా కు దిగారు. ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి హరికృష్ణ, ఇన్చార్జి కార్యదర్శి రాకేష్ ( గామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభను ఏర్పాటు చేయగా, మహిళా కూలీలు ఆందోళనకు దిగిరు. 100 రోజులు కూలి పనులు చేయగా, అందుకు సంబంధించిన డబ్బులు మొత్తం అందరికీ క లిపి 40వేల రూపాయలు రావాల్సి ఉండదని, దీనిపై గ్రామ పంచాయతీ రికార్డులో కూడా నమోదు చేశారని, అయినా కూడా ఆరు నెలల నుంచి డబ్బులు చెల్లించడం ల ేదని వారు ఆవేదన వ్యక్తం చే శారు. రెక్కాడితే కానీ గొక్కాడని తమ కుటుంబాలను వెల్లదీసుకోవడంతో చాలా ఇబ్బందులు పడు తునా ్నమని, కూలి డబ్బుల చెల్లింపుల నిర్లక్ష్యం వహించడం సరికాదని వార న్నారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ను వివరణ కోరగా, గ్రామ పంచాయతీ రికార్డులో కూలి డబ్బులకు సం బంధించి రికార్డు చేసింది నిజమేనని, అయితే డబ్బులు ట్రెజరీ నుంచి డ్రా చేయలేదని, ఈ క్రమం లో గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ ఆవిశ్వాసం, సర్పంచ్ల పదవీ కాలం ముగియడం, ఆపై పత్యేక అధికారులు నియమితులు కావడం దీని వల్ల కూలి డబ్బుల చెల్లింపులో జాప్యం జరిగిందని తెలిపారు. త్వరలోనేడబ్బులు చెల్లిస్తామని చెప్పారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సన్ మెమోరియల్ హాలు నందు ఆటో డ్రైవర్లకు సోమవారం నాడు ట్రాఫిక్ పోలీసులు, స్థానిక ఇన్స్పెక్టర్ల సమన్వయంతో వారు పాటించవలసిన నియమాలపై అవగాహాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా టౌన్ ఏసీపీ నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తమ వృత్తిని నిర్వర్తించాలన్నారు. ప్రతి ఆటో నెంబర్ తో పాటుగా, పోలీసులు జారీ చేయు టాప్ నంబర్లు విధిగా కలిగి ఉండాలన్నారు. లేనివారిపై చర్యలు తప్పవన్నారు. ఆటో యజమానులు వారి ఆటోని నేర చరిత గల వారికి డ్రైవర్ గా కిరాయిలకు ఇవ్వకూడదన్నారు. ఎవరైనా ఉల్లంఘించి పట్టుపడితే డ్రైవర్ తో పాటు యజమానులపై సైతం కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రయాణికుల భద్రతే ముఖ్యమని ఇటీవల జరిగిన రెండు నేరాల్లో ఆటో డ్రైవర్లు బాధ్యులుగా ఉన్నారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అంతే కాకుండా ఎక్కువ రద్దీ వుండే ప్రదేశాల్లో ప్రయాణికులకు, ఇతర వాహనదారులకు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా రోడ్డుపై విచ్చలవిడిగా ఆటోలను నిలుపుతున్నారని వెంటనే వాటిని కట్టడి చేసేలా చర్యలు చేపట్టామని నిర్దిష్ట ఆటో స్టాండుల్లో మాత్రమే ఆటోలను నిలుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఖరీముల్లాఖాన్ , రమేష్ , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఇతర అధికారులు , ఆటో డ్రైవర్లు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపు




**ముత్తారం( జనంసాక్షి )**మరణాంతరం ఎంతో విలువైన అవయవాలు మట్టిలో కలిసిపోనివ్వకుండా మరొకరి దానం చేయడం అన్నింటికంటే గొప్ప దానమని, నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన ముత్తారం లక్కారం గ్రామానికి చెందిన బర్ల రాజమ్మ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ కొనియాడారు. ఆదివారం రాజమ్మ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ లయన్స్ క్లబ్ ఆ ఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో రాజమ్మ మృతి చెందగా, సాంరాం గార్డెన్ అయిలి మధు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ శ్రీనివాస్ మృతురాలి నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో స్పందించి నేత్రాలను దానం చేసిన మృతురాలి భర్త రాజయ్య, కుమారులు లింగయ్య, సదానందంలకు ప్రోత్సహించిన శ్రీనివాస్ ను నల్లవెల్లి శంకర్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం నేత్ర, అవయవ శరీర దానాలపై లింగ మూర్తి అవగాహన కల్పించారు. నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్తారం మాజీ ఎంపీపీ అత్తి చంద్రమౌళి చేతుల మీ దుగా సదాశయ అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులన లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అ ధ్యక్షులు శ్రవణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజమౌళి, గౌరవ సలహాదారులు నూక రమేష్, సభ్యులు బండ్ల రవీందర్, ఐలి మధు తదితరులు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలి

### ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా గ్రామాల్లో అవగాహన కల్పించాలి

### డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అన్నప్రసన్న



**ముత్తారం (జనంసాక్షి )**ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అన్న ప్రసన్న వైద్య సిబ్బందికి సూచించారు. ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆమె సందర్శించారు. అనంతరం ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లతో సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇంటి వద్ద ప్రసవాలను తగ్గించాలని సూచించారు. ఆరోగ్య రక్ష ణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామీణ ప్రజలకు అవగాహన వైద్య సిబ్బంది తరుచూ కల్పి ంచాలని సూచించారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపా రు. ఎండ దెబ్బ తగలకుండా, బాడీ డిహైడ్రేషన్ కాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై తెలియజేయ చాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ, బాడీ డీహైడ్రేషన్పై అవగాహ న కల్పిస్తూ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని సూచించారు. వేసవిలో తీసుకోవాల్సిన ఆహార ప దార్థాలపై కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎండల తీవ్రత విపరీతంగా ఉన్న నేపథ్యంల ఏఎన్ఎంలు, ఆశ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యాధికారి అమరేందర్ రావు, మిట్ట శీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# జనంసాక్షి కథనానికి స్పందించిన అధికారులు

### గర్రెపల్లిలోని బావిని పరిశీలించి, మిషన్ భగీరథ వాటర్ సప్లై చేసిన అధికారులు

### ధన్యవాదాలు తెలియజేసిన గర్రెపల్లి వాసులు



**సైదాపూర్(జనంసాక్షి )ఏప్రిల్ 08:-**సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామ పరిధిలో గర్రెపల్లి మంచినీటి బావిలో త్రాగునీరు కలుషితం అయిం దని, స్నానాలు చేస్తే దురదలేస్తుందని, మిషన్ భగీరథ వాటర్ రాక నానా ఇబ్బందులు పడుతున్నామని వచ్చిన కథనంపై స్పందించిన సంబంధిత శాఖల అధికారులు సోమవారం గర్రెపల్లికి చేరుకొని మంచినీళ్ల బావిని పరిశీలించి,గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే హుటా హుటున మిషన్ భగీరథ వాటర్ సప్లై చేశారు. బావిలో ఉన్న పుటిక మట్టి తీసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని,మిషన్ భగీరథ వాటర్ ప్రతిరోజు వచ్చేలా చర్యలు తీసుకుం టున్నామని అన్నారు. గ్రామస్తుల సమస్యను గుర్తించి వెంటనే గ్రామానికి వచ్చి మిషన్ భగీరథ వాటర్ సప్లై చేసిన అధికారులకు,పత్రికకు దోకిడి తిరుపతి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరీష్ బాబు,గ్రిడ్ ఏఈ శ్రీనివాస్,స్పెషల్ ఆఫీసర్ సురేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు ఉగాది వేడుకలు




**రుద్రంగి ఏప్రిల్ 8 ( జనం సాక్షి )** రుద్రంగి మండల కేంద్రంలో కృష్ణవెని టాలెంట్ స్కూల్ యందు ముందస్తూ ఉగాది వేడుకలు 9.వ తరగతివిద్యార్థుల ఆద్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగాప్రిన్సిపల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ షడ్రుచులసమ్మేళనం తో ఉగాది పచ్చడి తయారు చేస్తారని దాని అర్థం.మనిషి జీవితం కూడ అన్ని అనుభవాలతో ముడిపడి ఉంటుంది అన్నారు. కరస్పాండెంట్ ఎంగిటి నరేష్ మాట్లాడుతూనేటి నుండి ప్రారంభమయ్యే శ్రీ క్రోధి సమా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యనంది ంచాలని కోరారు. పాఠశాలడైరెక్టర్లు తిపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్ లు విద్యార్థుల తల్లిదండ్రులకు శుభంకాలుతెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్య యాలు విజయ్ కుమార్, రమేష్,విజయ్ చందర్, సృజన్, సునీల్ విద్యార్థులు తదితరలు పాల్గోన్నారు.

# ఉపాధి హామీ కూలీల పట్ల జాగ్రత్తలు పాటించాలి



**ముత్తారం (జనంసాక్షి )**వేసవి దృష్ట్యా ఎండలు మండుతున్న తరుణంలో పని చేసే ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని ముత్తారం గ్రామ కార్యదర్శి సంతోష్ కూలీలకు సూచించారు. ముత్తారం గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో లలిత ఆదేశాల మేరకు గ్రామంలోని ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు గ్రామ కార్యదర్శి సంతో ష్ సోమవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. వడదెబ్బ తలగకుండా తగిన జాగ్రత్తలు పాటిం చాలని, డీహైడ్రేషన్ కాకుండా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని, ఒకవేళ వడదెబ్బ తగిలితే వెం టనే ఆసుపత్రికి వెళ్లాలనిసూచించారు. ఎ

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథనిలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ముస్లిం సోదరులతో కలిసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూరాలను తినిపించారు. ఆ అల్లా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ చల్లగా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్ ఏప్రిల్ 8 (జనం సాక్షి)**బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకుడు గుంటుకు శ్రీకాంత్ భవాని పెళ్లిరోజును వేడుకలను బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారుముస్తాబాద్ మండలం గన్నేవాని పల్లి గ్రామంలో టిఆర్ఎస్ నాయకుడు గుంటుకు శ్రీకాంత్ భవాని పెళ్లిరోజు వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలము నుండి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్కు కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీని ఇచ్చే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు గన్నె నరసింహులు కట్ట బాపురావు ,ఆనంద్ మాజీ సర్పంచ్ నాయకులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ వైద్యుడు మృతి



**హుజూరాబాద్, ఏప్రిల్ 8 (జనం సాక్షి )** :మండలంలోని ఇందిరానగర్ -శాలపల్లి వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ వైద్యుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికల పేట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు ఇప్పలపల్లి రవీందర్ జమ్మికుంటకు పని నిమిత్తం వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవీందర్ ను 108 వాహనంలో హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బోర్నపల్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించిన బండి సంజయ్



**హుజూరాబాద్, ఏప్రిల్ 8 (జనం సాక్షి)**హుజూరాబాద్ నియోజకవర్గంలోని బోర్నపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన గంట సింధూజ(18), గంట విజయ్ (17), గంట వర్ష (14) కుటుంబాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బంలడి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం పరామర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డితో కలిసి బోర్నపల్లి విచ్చేసిన బండి సంజయ్ సింధూజ, విజయ్ నివాసాలకు వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ముగ్గురు విద్యార్థులు అతి చిన్న వయసులోనే దుర్మరణం పాలై కుటుంబ సభ్యులకు శోకం మిగిల్చిడం కలిచి వేస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ అన్నారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చనిపోయిన విద్యార్థుల ఆత్మలకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఇసుక డంపును సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని తహశీల్దార్ ఆదేశాల మేరకు మంథని మండలం కాసీపేట గుడి, గుంజపడుగు వద్ద అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులచే నిల్వ చేయబడిన సుమారు 25 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును సీజ్ చేసినట్లు మంథని గిర్దావర్ రాజిరెడ్డి తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను గ్రామ పంచాయితీ కార్యాలయం గుంజపడుగు కు తరలించి గ్రామ కార్యదర్శి కి కస్టడీ నిమిత్తం అప్పగించడం జరిగిందని, అలాగే ఇసుక రక్షణ నిమిత్తం స్థానిక మంథని ఎస్ఐకి సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారుతెలిపారు.

# ప్రాథమికోన్నత పాఠశాల కుస్థాపూర్ లో ఉగాది సంబరాలు




**మల్లాపూర్ ఏప్రిల్0 9(జనం సాక్షి)** మండలం లోనిప్రా థమి కోన్నత పాఠశాల కుస్థా పూర్ లో సోమవారం తెలుగు నూతన సంవత్సం ఉగాది పండుగ వేడుకలు వైభవం గా జరిగాయి. షడ్రుచులు అయిన ఉప్పు, కారం, మామిడి, చింత పండు, బెల్లం, వేపపువ్వులతో ఉగాది పచ్చడి తయారుచేసి విద్యార్థులకు ఉగాది పచ్చడి యొక్క విశిష్టతను ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు వివరించారు. బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీకఉప్పు- జీవితంలో ఉత్సా హం, రుచికి సంకేతంవేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలుచింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులుపచ్చి మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లు,కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులను అధిగమించి జీవితం సంతోషంగా గడపాలని విద్యార్థులకు వారి తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహబాజ్ హు స్సేన్, శృతి, సునీత, గణేష్, లహరి, విజయలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో బహుగుళ్ళ గుట్ట అభివృదద్ధి

## .శ్రీధర్ బాబు చేస్తున్న సేవలపైన హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుండే రాజేందర్



**ముత్తారం (జనంసాక్షి )**రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 100 రోజుల్లోనే మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందని మచ్చుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుండే రాజేందర్ అన్నారు. సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . గత ప్రభుత్వంలో మచ్చుపేట గ్రామ శివారులోని బహుగుళ్ళ గుట్ట దేవాలయ అభివృద్ధి చేయాలని అనేకమార్లు నాయకులకు ప్రజాప్రతినిధులకు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరినప్పటికీ.. ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం వందరోజుల అనతిన కాలంలోనే రెండు కోట్ల నిధులతో మచ్చు పేట గ్రామం నుండి బహుళ్ళగుట్ట వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా భవిష్యత్లో బహుగుళ్ల గుట్టలోని పురాతన ఆలయాలను అభివృద్ధి పరిచే విధంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు చర్యలు చేపడతామని గతంలోనే తెలిపారని అన్నారు మంథని నియోజకవర్గంలో అనేక విధాలుగా అభివృద్ధి చెందాలంటే అది శ్రీధర్ బాబుతోనే సాధ్య మవుతుందని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పనులు పూర్తయిన సందర్భంగా గ్రామ ప్రజల పక్షాన ఐటి శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## బాలాగని తిరుపతి కుటుంబానికి 70.000 ఆర్థిక సహాయం చేసిన పురుషుల పొదుపు సంఘం



**సైదాపూర్ ఏప్రిల్లు 8 (జనంసాక్షి )** మండలకేంద్రంలో ని పురుషుల పొదుపు సంఘంలో మండల పొదుపు సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సైదాపూర్ సంఘం లో ని సభ్యులు బాలగోని తిరుపతి మరనించినందున వారి నామిని భార్యా శ్రీదేవి కి విపత్స స హయం క్రింద సాముహిక నిధి ద్వారా 30,000రూపాలు, మరియు సాముహిక నిధి ద్వారా 30,000రూపాలు,,అభయనిది పథకం ద్వారా 10,000రూపాలు ఇవ్వడం ,, జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు బత్తుల భూమయ్య సంఘ పర్యవేక్షకులు వేముల కిషోర్ మరియు సంఘ ఉపాధ్యక్షులు దొనికన మారుతి మరియు మరియు పాలకవర్గ సభ్యులు కోడెం సురేష్ అనగోని పర్శ రాములు అనగోని శ్రీధర్ గాధపాక కార్తిక్ బొంగోని రమేష్ అనగోని శ్రీనివాస్ పైడిపెల్లి రమేష్ గూల్ల శ్రీకాంత్ భూపెల్లి యశ్వంత్ సమితి గణకులు అనగోని వీరన్న సంఘ గణకులు ముజ్జిగ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగించిన రామగుండం ఎస్ఐ



**రామగుండం, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :** రామగుండం పట్టణ ంలోని ముబారక్ నగర్‌కు చెందిన ఇమ్రాన్ ఖాన్ అనే యువ కుడు. తన సెల్ ఫోన్ పోగొట్టుకోవటంతో రామగుండం ఎస్ఐ సతీష్‌కుమార్ సోమ వారం బాధితునికి అప్పగించాడు. రూ 25 వేయిల విలువగల ఫోన్ ను పోలీసులు స్పందించి. గుర్తించి. తన ఫోన్ తనకు అప్పగించటం పట్ల బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఎవరైనా సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న. దొంగతనానికి గురైనా సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే సులభంగా గుర్ధించ వచ్చని. ప్రతి ఒక్కరు పోర్టల్ ను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

# జరగని రోడ్డు నిర్మాణ పనులు

## జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌కు ఫిర్యాదు



**రామగిరి, ఏప్రిల్ 8, (జనంసాక్షి) :**రామగిరి మం డలం కల్వచర్ల నుండి రత్నాపూర్ రోడ్డు నిర్మా ణము ఫోర్ లైన్స్ జరుగుతున్నది, కాగా ఈ రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ఆర్ అండ్ బి అధికారులు పట్టించు కోక పోవడం పట్ల ప్రజలు అనేకమైన రోగాల బారి న పడుతున్నారని రోడ్డు నిర్మాణ పనులకు అధికారుల పర్యవేక్షణ లేదు అని రోడ్డుపై వాటర్ చల్లడం లేదని దుమ్ము ధూ ళితో వ్యాపారవేత్తలు సింగరేణి కార్మిక కుటుంబాలు, వాహనదారులు, ప్రజలు హాస్పిటల్ పాలవుతున్నారని, దీనిపైన సమగ్ర విచారణ జరిపించి దీనికి సంబంధించిన కాంట్రాక్టర్ పై అధికారి పై చర్యలు తీసుకోవాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్, తీగల శ్రీధర్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

# ఆదర్శ విద్యా కమిటీ చైర్మనఎన్నిక

**ముత్తారం (జనంసాక్షి )** గ్రామ అమ్మ ఆదర్శ విద్యా కమిటీ చైర్మన్ గా చిగురు స్రవంతిగా ఎన్నికయ్యారు. ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా సోమవారం ఆమెను ఎన్నుకున్నారు. తనను ఎన్నుకు ందన్నందుకు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి చిగురు స్రవంతిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనంసాక్షి)**వేములవాడ ప్రధాన బస్టాండ్ లో భక్తుల,ప్రయాణీకుల దాహార్తి తీర్చడానికి సోమవారం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఆర్టీసీ డిఎం మురళి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగవైకల్యం వున్నవారికి బస్ పాసులు ఇప్పించరని,బస్ స్టేషన్ లో బేబీ ఫీఫింగ్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు. గత 3 సంవత్సరాల నుండి ప్రయాణీకులకు, భక్తులకు బస్టాండ్ నందు చలివేంద్రం ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తి తీరుస్తునరన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, అసిస్టెంట్ మేనేజర్ వర్జిలాల్, శ్రీనివాస్ యాదవ్, అంజి, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.